



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక




| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 156 | ఆదివారం | 01-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 156 | Sunday | 01-03- 2026 | Price: ₹3/- | Pages: 8 |



# మోగిన ఎన్నికల నగారా

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల షెడ్యూల్ ఖరారు

తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఎలక్షన్స్

ఏప్రిల్ 9న అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో పోలింగ్

రెండు విడతలుగా పశ్చిమ బెంగాల్ ఎన్నికలు

మే 4న అసెంబ్లీ ఓట్ల లెక్కింపు.. ఫలితాల విడుదల

మీడియాకు వివరాలు వెల్లడించిన సీఈవో జ్ఞానేశ్‌కుమార్

**న్యూఢిల్లీ, మార్చి15:**

దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈసీ వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం.. అస్సాం, కేరళ, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమ బెంగాల్ రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించ




నున్నారు. తొలి విడుత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడుత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో శాసనసభల పదవీకాలం మే, జూన్‌ల నెలల్లో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

మిగతా 2లో



రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు అన్నిమతాలతో సోదరభావం

మైనారిటీల అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం

రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

# కలిసికట్టుగా ముందుకు సాగుదాం



**హైదరాబాద్, మార్చి15 (క్విక్ టుడే న్యూస్):**

అన్ని మతాలకు చెందినవారు కలిసికట్టుగా సోదర భావంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి సాధ్యమైనంత మేరకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. రంజాన్ మాసం ఒక పండుగ మాత్రమే కాదు. విలువలను గుర్తుచేసే పవిత్ర మాసం. నెల రోజులపాటు ఆత్మశుద్ధితో పరులకు సహకారం అందిస్తూ అందరితో


మిగతా 2లో

# వదంతులు నమ్మొద్దు

## ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వీడియో విడుదల

కాఫీ షాపులో కాఫీ ఆర్డర్ చేస్తూ కనిపించిన నెతన్యాహు

**జెరూసలెం, మార్చి15:**



ఇరాన్ దాడుల్లో తాను చనిపోయినట్లు వస్తున్న వార్తలకు చెక్ పెడుతూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కొత్త వీడియోను విడుదల చేశారు. ఇందులో ఆయన తన చేతిని చూపిస్తూ, "నాకు ఐదు వేళ్లే ఉన్నాయి" అని చెప్పి, ఇటీవలి వీడియోలో ఆరు వేళ్లు ఉన్నాయన్న ప్రచారాన్ని కూడా సరదాగా కొట్టిపారేశారు. ఓ కాఫీ షాపులో కాఫీ ఆర్డర్ చేస్తూ కనిపించిన

మిగతా 2లో



# 22 నుంచి రైతు భరోసా

## మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో నిధులు జమ

ఏప్రిల్ నెలాఖరులోగా రైతులందరికీ విడుదల

**హైదరాబాద్, మార్చి15 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ అన్నదాతలకు శుభవార్త. ఈ నెల 22 నుంచి రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా నిధులు విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

మిగతా 2లో

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధమే



## కాంగ్రెస్ నేతలకు కేటీఆర్ సవాల్

డ్రగ్స్ వాడేవారు ఏ పార్టీ వారైనా చట్టప్రకారం శిక్షించాల్సిందే

అనవసరంగా నా పేరును లాగితే నోటీసులు ఇస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, మార్చి15 (క్విక్ టుడే న్యూస్):**

మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. తాను డ్రగ్స్

మిగతా 2లో


## ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు

# షోకాజ్ నోటీసు


## క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించించిన టీడీపీ

**అమరావతి, మార్చి15 (క్విక్ టుడే న్యూస్):**

ఏపీలోని ఏలూరు పార్లమెంటు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌పై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది. హైదరాబాద్ శివార్లలోని మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీలో ఆయన మత్తుపదార్థాలు తీసుకున్నారన్న అంశం నేపథ్యంలో, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై ఐదు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని స్పష్టం చేస్తూ షోకాజ్



మిగతా 2లో



## పశ్చిమాసియాలో

# ఉద్రిక్తత

16వ రోజుకు చేరిన యుద్ధం

2

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 1 మార్చి 2026 quicktodaynews.com



తరువాయి పేజీ..



# వదంతులు నమ్మొద్దు

నెతన్యాహు, తన మరణవార్తలపై వ్యంగ్యంగా స్పందించారు. "తనకేమీ కాలేదని, ప్రాణాలు పోయినా తన దేశాన్ని ప్రేమిస్తూనే ఉంటానని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్ ప్రజల ధైర్యాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవల ఇరాన్ జరిపిన దాడుల్లో నెతన్యాహు మరణించారంటూ సోషల్ మీడియాలో తీవ్రంగా ప్రచారం జరిగింది. దీనిపై ఆయన కార్యాలయం గతంలోనే స్పందించి, అవన్నీ అసత్యాలని, ప్రధాని క్షేమంగా ఉన్నారని ప్రకటించింది. ఇప్పుడు నెతన్యాహు స్వయంగా వీడియో ద్వారా స్పష్టత ఇచ్చారు. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధానిని వెంటాడి అంతమొందిస్తామని ఇరాన్ మిలిటరీ ఆదివారం హెచ్చరించింది. చిన్నారుల మృతికి కారణమైన నెతన్యాహును వది లిపెట్టేది లేదని స్పష్టం చేసింది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వదంతులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# మోగిన ఎన్నికల నగారా



(ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తిచేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈవో) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు షెడ్యూల్ ప్రకటించారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అందులో తమిళనాడులో 234, పశ్చిమ బెంగాల్‌లో 294, కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధమే



టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించిన విషయం తెలిసిందే..

# కలిసికట్టుగా ముందుకు సాగుదాం



సత్సంబంధాలను కొనసాగించడమే రంజాన్ మాసం పవిత్రత" అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మంత్రులు అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు, పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. క్రికెటర్ అజారుద్దీన్ కి మంత్రి పదవి, షబ్బీర్ అలీకి సలహాదారుగా, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్, బాక్సింగ్ చాంపియన్ నిక్కిత్ జరీన్‌కు డీఎస్పీగా ఉద్యోగ కల్పించడమే కాకుండా రూ. 2 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. 8 మంది మైనారిటీ నాయకులను వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లుగా నియమించాం.. " అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రంజాన్ పండుగ ప్రజల్లో సఖ్యత, సోదరభావం తీసుకొచ్చి హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరూ మత సామరస్యంతో రాష్ట్ర అభివృద్ధి ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ప్రతి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో మైనారిటీలకు సింహ భాగమిచ్చి ముందుకు నడిపిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ హాస్టళ్లలో మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. "ఈ ప్రభుత్వం మనందరిదీ. నేను మీ సోదరుడిని. మనమందరం కలిసి తెలంగాణ, హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. అందరం కలిసి కష్టపడితేనే ఈ రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మీ అందరి సహకారం కావాలి" అని కోరారు.





# పశ్చిమాసియాలో ఉద్రిక్తత

## 16వ రోజుకు చేరిన యుద్ధం

**టెహ్రాన్, మార్చి15:**

పశ్చిమాసియాలో పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు సైనిక కేంద్రాలే లక్ష్యంగా సాగిన దాడులు, ఇప్పుడు చమురు క్షేత్రాలపై గురి పెడుతున్నాయి. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మొదలై 16వ రోజుకు చేరుకుంది. ఇరాన్ మిలిటరీ సదుపాయాలు, చమురు క్షేత్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్ కూడా ఏమాత్రం తగ్గకుండా ప్రతీకార దాడులు కొనసాగించింది. అమెరికా, ఇజ్రాయెల్ సైనిక సదుపాయాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. పశ్చిమాసియాలో ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వేళ పోప్ లియో X1V కీలక ప్రకటన చేశారు. తక్షణమే యుద్ధానికి ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. "పశ్చిమాసియాలో క్రైస్తవుల తరఫున, సన్మార్గంలో నడిచే స్త్రీ, పురుషులందరి తరఫున, ఈ సంఘర్షణకు కారణమైన వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చర్చల మార్గాలు తిరిగి తెరుచుకోవడానికి తక్షణమే కాల్పులను విరమించండి. హింస అనేది ఎన్నటికీ ప్రజలు కోరుకుంటున్న న్యాయం, స్థిరత్వం, శాంతిని తీసుకురాలేదు" అని అన్నారు. వాస్తవానికి ఆయన అమెరికాకు చెందిన వ్యక్తి అయినప్పటికీ, తన ప్రసంగంలో యూఎస్, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించలేదు.

# ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్‌కు షోకాజ్ నోటీసు

నోటీసు జారీ చేసింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పుట్టా మహేశ్ కు అధికారికంగా నోటీసు పంపారు. మార్చి 14వ తేదీన మొయినాబాద్ ఫాంహౌస్‌లో జరిగిన ఘటన, ఆ తర్వాత మీడియాలో వచ్చిన కథనాలను పార్టీ అధిష్ఠానం చాలా సీరియస్‌గా తీసుకుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాలు పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగించే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. "ఈ అంశంపై సమగ్ర నివేదిక వచ్చే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పార్టీ మిమ్మల్ని ఆదేశిస్తోంది. ఈ వ్యవహారానికి సంబంధించి మీ లిఖితపూర్వక వివరణను 5 రోజుల్లో పార్టీకి అందజేయాలి" అని నోటీసులో పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పుట్టా మహేశ్ ఇచ్చే వివరణను పరిశీలించిన తర్వాత పార్టీ అధిష్ఠానం తదుపరి చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.

# 22 నుంచి రైతు భరోసా



తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించారు. మొదటి విడతగా ఈ నెల 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి 70 లక్షల మంది రైతులకు ఎకరం వరకు రూ.3,590 కోట్లు నిధులను రైతుల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి చేతుల మీదుగా బదిలీ చేయనున్నారు. తర్వాత మరో 20 రోజులకు రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు వారి ఖాతాల్లోకి బదిలీ చేయనున్నారు. మొత్తంగా 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గారు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి గారు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా గారు, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.